క్లుప్తంగా

ఉసేన్‌స్వామి దర్గాకు పోటెత్తిన భక్తులు



ఉసేన్‌స్వామికి ఫతేహాల్ సమర్పిస్తున్న భక్తులు

కోవెలకుంట్ల: మండలంలోని రేవనూరు ఉసేన్‌స్వామి దర్గాకు గురువారం భక్తులు పోటెత్తారు.రంజాన్ నెల ముగిసి మొదటి వారం కావడంతో నంద్యాలతోపాటు, కర్నూలు, వైఎస్సార్, అనంతపురం తదితర జిల్లాలకు చెందిన భక్తులు దర్గాను దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. జెండాలు, పూలదట్టీలు సమర్పించారు. ఉసేన్‌స్వామికి ఫాతేహాల్ సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.


ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ



భూమిపూజ చేస్తున్న సూర్యనారాయణరెడ్డి

కోవెలకుంట్ల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలో మజీద్‌కు ప్రహరీ ఏర్పాటుకు గురువారం ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. మజీద్‌కు ప్రహరీ లేకపోవడంతో పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని పట్టణానికి చెందిన ముస్లింలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో రూ. 5 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ బాలాంజనేయులు, కాంట్రాక్టర్ చిక్కేపల్లి ప్రసాదరెడ్డి, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళ వైద్యానికి ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న డాక్టర్ రామిరెడ్డి

కోవెలకుంట్ల: స్థానిక స్వామినగర్ కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న ఓ పేద మహిళ వైద్యానికి పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ డాక్టర్ల విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామిరెడ్డి గురువారం చేయూత నిచ్చారు. కాలనీకి చెందిన కన్నెలూరి రామకృష్ణ భార్య కుమారి అనారోగ్యానికి గురైంది. వైద్య ఖర్చులకు తనవంతు సాయంగా రూ. 5వేలు అందజేశారు. కార్యక్రమంలో రామిరెడ్డి సేవాసమితి సభ్యులు సరోజ, సుబ్రమణ్యం. ఓబులేసు, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలంపాట

అవుకు: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం వాహనాల వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ జగదీశ్వర్ రెడ్డి గురువారం తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన ఏడు బైకులు,ఒక ఆటో ఒక కారును వేలం వేస్తున్నామన్నారు.వాహనాలు దక్కించుకున్న వ్యక్తులు వేలంపాట నగదుతో పాటు జీఎస్టీ కూడా చెల్లించాల్సి ఉంటుందని ఎస్‌ఐ చెప్పారు.

డోన్ టౌన్: ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన మూడు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను గురువారం పట్టణంలోని సెబ్ స్టేషన్ వద్ద వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు సెబ్ సీఐ భీమలింగ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగినవారు వివరాలకు స్థానక సెబ్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

దాడి కేసు నమోదు

బనగానపల్లెరూరల్:మండలంలోని నందివర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని నందవరం గ్రామానికి చెందిన ఎస్ సుదర్శన్‌రెడ్డిపై ఇదే గ్రామానికి చెందిన ఎస్ హరినాథ్‌రెడ్డి దాడి చేసినట్లు ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి గురువారం తెలిపారు. సుదర్శన్‌రెడ్డికి టంగుటూరుకు వెళ్లే దారిలో పొలం ఉంది. ఈ పొలంలోకి వెళ్లకుండా హరినాథ్‌రెడ్డి ముళ్లకంప రాళ్లను అడ్డగా వేశాడు. ఈ విషయంలో ప్రశ్నించిన సుదర్శన్ రెడ్డిపై హరినాథ్‌రెడ్డి కర్రతో దాడి చేయడంతో పాటు దుర్భాషలాడాడని బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ మేరకు హరినాథ్‌రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు.

మజ్జిగ పంపిణీ కేంద్రం ప్రారంభం



మజ్జిగ పంపిణీ చేస్తున్న సీఐ శేషయ్య

డోన్ : వేసవి నేపథ్యంలో దాతలు మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పట్టణ సీఐ శేషయ్య అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కమలాపురం సర్పంచ్ రేగటి అర్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రెండవ మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని గురువారం సీఐ శేషయ్య ప్రారంభించి మాట్లాడారు. సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా సీఐ పిలుపునిచ్చారు.

భవితకు పాలి‘టెక్నిక్’!

- మంత్రి బుగ్గన చొరవతో పాలిటెక్నిక్ కళాశాల మంజూరు
- భవన నిర్మాణానికి రూ.33 కోట్లు కేటాయింపు
- విద్యార్థులకు అందుబాటులో సాంకేతిక విద్య
- ఈ యేడాది నుంచి శేషారెడ్డి ఉన్నత పాఠశాలలో జరగనున్న తరగతులు
- వెల్లువెత్తుతోన్న హర్షాతిరేకాలు



పాలిసెట్ ఉచిత శిక్షణకు హాజరైన విద్యార్థులు (ఫైల్)

బేతంచెర్ల: ఎట్టకేలకు ఇరవైఏళ్ల మండల ప్రజల కల నెరవేరింది. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక చొరవతో బేతంచెర్ల మండలానికి పాలిటెక్నిక్ కళాశాల మంజూరైంది. దీంతో ప్రజలతోపాటు విద్యార్థులు, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలని ఏళ్లతరబడి విద్యార్థి సంఘాలు పోరాడినా ఫలితం దక్కలేదు. చివరకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మంత్రి బుగ్గన ప్రత్యేక చొరవతో నెరవేరింది. ఇప్పటికే గోరుమానకొండలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల, ఎంఎస్ఎమ్ ఇనిస్టిట్యూట్ భవన నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గత నెలలో పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేసిన ప్రభుత్వం భవన నిర్మాణానికి రూ.33 కోట్లు కేటాయించింది కూడా. అదేవిధంగా గోరుమానకొండ వద్ద కళాశాల భవనం నిర్మించేందుకు భూమి కేటాయించారు అధికారులు. పేద, మధ్య తరగతి విద్యార్థులు త్వరగా స్థిరపడేందుకు సాంకేతక విద్య ఓ టెక్నిక్... పాలిటెక్నిక్ కళాశాల వారి భవితకు ఎంతో ఉపయోపడుతుందని అనే విద్యావేత్తల అంచనాకు కార్యరూపం దాల్చింది. ప్రస్తుతం మంజూరైన పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అయితే ఎంతో డిమాండ్ ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సు కూడా ఉండడంతో విద్యావేత్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోనే కళ్యాణ దుర్గం తరువాత బేతంచెర్ల పాలిటెక్నిక్ కళాశాలలో మాత్రం ఈ కోర్సు అందుబాటులో ఉండడంతో ప్రత్యేకత సంతరించుకుంది.

స్థానిక శేషారెడ్డి ఉన్నత పాఠశాలలో సాగనున్న పాలిటెక్నిక్ కళాశాల

బేతంచెర్ల మండలానికి పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసిన ప్రభుత్వం ఈవిద్యాసంవత్సరం నుంచే తరగతులు నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు స్థానిక శేషారెడ్డి ఉన్నత పాఠశాల్లో పాలిటెక్నిక్ కళాశాల నిర్వహించేందుకు అధికారయంత్రాంగం సిర్వం సిద్ధం చేసింది. మే 10వ తేదిన జరిగే పాలిసెట్ పరీక్షకు సంబంధించి ఉచితంగా శిక్షణా తరగతులకు అవకాశం కల్పించింది ప్రభుత్వం. దీంతో ఈనెల 19 నుంచి శేషారెడ్డి ఉన్నత పాఠశాల్లో శిక్షణా తరగతులు జరుగుతున్నాయి. పాలిసెట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 30వ తేదీ వరకు గడువు.

చాలా సంతోషంగా ఉంది



పాలిటెక్నిక్ చదువాలంటే గతంలో మండల కేంద్రానికి 50 కిలో మీటర్ల దూరంలో ఉన్న నంద్యాల, కర్నూలుకు వెళ్లాల్సిన పరిస్థితి. పాలిటెక్నిక్ కళాశాల మంజూరు కావడమే కాకుండా ఉచిత పాలిసెట్ శిక్షణ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. ఈఏడాది 10వ తరగతి పూర్తయింది. పాలిసెట్ శిక్షణకు వస్తున్నాను. కళాశాల మంజూరు చేసిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోపాటు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి కృతజ్ఞతలు. **– విద్యార్థి సుధ, బుగ్గానిపల్లె గ్రామం**

నెరవేరిన విద్యార్థుల కల



మండలంలోని విద్యార్థుల సాంకేతిక కల నెరవేరింది. పాలిటెక్నిక్ పూర్తి చేస్తే మండలంలో పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ, సమీప ప్రాంతాల్లో ఉన్న సిమెంట్ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉంది. దూరప్రాంతాలకు విద్యార్థులు వెళ్లకుండా ఇక్కడే సాంకేతిక విద్య అందుబాటులోకి రావడం శుభపరిణామం. నేను 10వ తరగతి పూర్తి చేశాను. పాలిసెట్‌లో మంచి ర్యాంకు సాధించి పాలిటెక్నిక్‌లో సీట్ సాధిస్తా. **– జగదీశ్వర్ రెడ్డి, విద్యార్థి, హనుమాన్ నగర్**

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి



పాలిసెట్ పరీక్షకు ఉచితంగా ఇస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. పేద, మధ్య తరగతి విద్యార్థులకు పాలిటెక్నిక్ ఎంతో ఉపయోగపడుతుంది. త్వరగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మంచి భవిష్యత్తు ఉంటుంది. పదవ తరగతి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. **– రాజేష్, కళాశాల ఓస్డీ**

రైతు సంక్షేమానికి సీఎం పెద్ద పీట



రైతులకు ట్రాక్టర్ అందజేస్తున్న ఎంపీపీ

బేతంచెర్ల: రైతు సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెద్ద పీట వేసి రైతు భరోసా తోపాటు, సబ్సిడీపై యంత్రాలను అందజేస్తూ అండగా ఉన్నారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, ఎంపీటీసీ మునేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండలపరిధిలోని ఆర్ కొత్తపల్లె గ్రామంలో వైఎస్సార్ యంత్ర సేవ కింద 40 శాతం సబ్సిడీతో రైతు గ్రూపుకు మంజూరైన ట్రాక్టర్‌ను ఏఓ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వారు రైతులకు అందజేశారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రఖ్యాతి, రవితేజ, గోరుమాను కొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ



విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ చేసిన దృశ్యం

అవుకు: మండల పరిధిలోని మర్రికుంట తండా విద్యార్థులకు గురువారం ఎస్‌ఐ జగదీశ్వర్ రెడ్డి సొంత నిధులతో క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. రూ. 10 వేలు వెచ్చించి క్యారమ్ బోర్డ్స్, క్రికెట్ కిట్టు, షటిల్ బ్యాట్స్ తదితర ఆట వస్తువులు అందజేశారు. విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలని ఈ సందర్భంగా సీఐ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ రావు, కానిస్టేబుల్ నందునాయక్, హోంగార్డ్స్ చక్రి, మద్దిలేటి, దాసు పాల్గొన్నారు.

పేదల ముంగిటకే సంక్షేమ పథకాలు



ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తూ పేదల ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తూ జన రంజకమైన పాలన అందిస్తున్నారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, ఎంపీటీసీ మునేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆర్ కొత్తపల్లె గ్రామంలో ఎంపీడీఓ వెంగన్న , పంచాయతీ కార్యదర్శి హరిత ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ, అధికారుల దృష్టికి భూముల ఆన్‌లైన్ లాక్ పడటం వలన బ్యాంకు రుణాలు విషయంలో ఇబ్బంది పడుతున్నామని, ఇల్లు మంజూరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలు మంజూరు చేయాలని విన్నవించారు. భూముల లాక్‌లు తీసి వేయిస్తామని, అర్హులైన వారికీ ఇల్లు మంజూరుతోపాటు, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ, ఈఓఆర్డీ వెంకట రంగనాయకులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజశేఖర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ శేఖర్ బాబు, ఎంఈఓ సోమశేఖర్, వైఎస్సార్ నాయకులు నాగేశ్వర్‌రావు, నాగేశ్వర్‌రెడ్డి, వెంగలరెడ్డి, ఎద్దులన్న, రామనాయుడు, రమన, శేఖరయ్య, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల అమ్మకందారులపై చర్యలు తీసుకోండి



రైతులతో మాట్లాడుతున్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

అవుకు: నకిలీవిత్తనాలను అమ్ముతూ రైతులను మోసం చేస్తున్న దుకాణదారులపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ నేత చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి అన్నారు. అవు కు, చెర్లోపల్లె, ఓబుళాపురం గ్రామ రైతులు కోవెలకుంట్ల పట్టణంలోని రైతు మిత్ర ఫర్టిలైజర్ దుకాణంలో వరి విత్తనాలను కొనుగోలు చేసి నాట్లు వేశారు. మొలకెత్తక పోవటంతో ఈ విషయాన్ని సంబంధిత ఫర్టిలైజర్ ద ుకాణం యజమాని దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదు. దీంతో గురువారం స్థానిక చల్లా కార్యాలయంలో చల్లా విఘ్నేశ్వర్ రెడ్డికి రైతులు తమ గోడును విన్నవించుకున్నారు. స్పందించిన ఆయన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు సమస్యను వివరించి దుకాణాదారులపై చర్యలు తీ సుకోవాలని కోరారు. అలాగే ఇక నుంచి ఇలాంటి అక్రమాలు జరుగకుండా తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా చల్లా రైతులకు హామీ ఇచ్చారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనలు

ప్యాపిలి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సు బ్రహ్మణ్యం,కమిటీ చైర్మన్ లక్ష్మన్న గురువారం అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సీనియర్ బైపీసీ లో 976 మార్కులు సాధించిన కె. మానస ఉమ్మడి కర్నూలు జిల్లా టాపర్‌గా నిలవడం గర్వకారణం అన్నారు. అలాగే సీనియర్ ఎంపీసీలో లహరి 933 మా ర్కులు, సాయిరమ్య 985 మార్కులు, కొండయ్య 887 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. సీనియర్ బైపీసీలో హర్షియా బేగం 932, భవ్య 847, సీనియర్ సీఈసీలో ధనరాజ్ 890, నరసింహ 778, చిన్న వెంకటేశ్ 758, సీనియర్ హెచ్‌ఈసీలో కావ్య 686, జనార్దన్ 611 మార్కులు సాధించినట్లు తెలిపారు.

అవుకు జూనియర్ కళాశాలలో 50శాతం ఉత్తీర్ణత

అవుకు: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రం అవుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపాల్ బాబు గురువారం తెలిపారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 50శాతం ఉత్తీర్ణ సాధించామన్నారు. ఆదర్శ పాఠశాలలోని ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపు నందు హిమబిందు 933 మార్కులు, కె.చిట్టీ 931 మార్కులు సాధించారు.

విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్

బేతంచెర్ల: మండలంలోని గోరుమానుకొండ గ్రామ సమీపాన ఉన్న మోడల్ స్కూలు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులను ప్రిన్సిపాల్ షమీల గురువారం అభినందించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు సాహితి 408, మనోజ్ కుమార్371, బైపీసీలో 440 మార్కులకు సుచిత్ర 409, పునిత్ కుమార్370, సీఈసీలో 500 మార్కులకు భాస్కర్ హుసేన్ 428, ఎం. కల్పన 330 మార్కులు సాధించారన్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 1000 మార్కులకు దీపిక 952 మార్కులు, భారతి 950, కీర్తి 934, చంద్ర కళ 929 , బైపీసీలో అర్చన 928, మహేశ్వరీ 889 మార్కులు సాధించారని తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



ముబీనా, 963 ఎంపీసీ

బనగానపల్లెరూరల్: ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ భీముడునాయక్ గురువారం తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తీర్ణతతో 52.88శాతం సాధించినట్లు తెలిపారు. ఇందులో మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో సాజీద 420 అత్యధిక మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా, సెండర్ ఇయర్ ఎంపీసీ గ్రూప్‌లో ముబీనా 963 అత్యధిక మార్కులు సాధించారని తెలిపారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

- ప్రజా సంక్షేమం,అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో నందవరంలో లబ్ధిదారులకు బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె: అర్హతే ప్రామాణికంగా కులమతాలు, పార్టీలు, వర్గాలకు అతీతంగా పేదలకు సీఎ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని నందవరం గ్రామంలో గురువారం ఎమ్మెల్యే కాటసాని గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా చౌడేశ్వరీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ దూదేకుల ఖైరూన్‌బీ, ఎంపీటీసీ సభ్యురాలు సుజాత, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు పీఆర్ మురళీ మోహన్‌రెడ్డి, పీఆర్ వెంకటేశ్వరరెడ్డి, తులసిరెడ్డి చిన్నిఓబులరెడ్డి, దశరధ రామిరెడ్డి తదితరులతో కలిసి ఎమ్మెల్యే గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులై ఉండి పథకాలు లభించనివారు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని, అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందుతున్నాయని ప్రజలు ఎమ్మెల్యేకు తెలిపారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను లబ్దిదారులకు అందజేశారు. అనంతరం కాటసాని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడే నాయకుడని, పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 98శాతం హామీలను అమలు పరచినట్లు పేర్కొన్నారు. మాయమాటలతో మభ్యపెట్టడం చంద్రబాబు నైజం అన్నారు. నీరు చెట్టు పథకంలో తెలుగు తమ్ముళ్లు దోచుకున్నారని ఆరోపించారు. పొదుపు మహిళలకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ నేరవేర్చనందున వడ్డీల భారంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగు విడతలుగా పొదుపు మహిళలకు చెల్లిస్తున్నారని గుర్తు చేశారు. సంక్షేమ పాలన ఇలానే కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే కాటసాని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివరామయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికృష్ణ, మండల ఏఈ రమణ, హౌసింగ్ ఏఈ భాస్కర్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు సుదర్శన్‌రెడ్డి, పీరా సుబ్రహ్మణ్యం, మారుతి, లోకేశ్వరరెడ్డి, రామేశ్వరరెడ్డి, చెన్నరెడ్డి, నరసింహారెడ్డి, పార్థసారథిరెడ్డి, భక్తవత్సల రెడ్డి శేషశేయనారెడ్డి, గోపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రంగరావు, వడ్డె సుబ్బరాయుడు, వడ్డె కుళ్లాయి. పూలరాజు, ఖాసీం, చింతమాను ఆదం, జిల్లెల్ల వలి, సచివాలయ సిబ్బంది వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన పది కుటుంబాలు



వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులతో చేరిన నాయకులతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నందవరంలో పర్యటించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో ఆ గ్రామానికి చెందిన పది కుటుంబాలు వైస్సార్‌సీపీలో చేరాయి. టీడీపీ మాజీ సర్పంచ్ నారాయణమ్మ,భర్త ఎస్.బాలయ్యతో పాటు కె మద్దిలేటి, వడ్డె శ్రీనివాసులు, బాల ఓబన్న, టీ.సుబ్బరాయుడు,జి చెన్నయ్య శిఖామ ణి, ముల్లా హుస్సేన్ తదితరులు చేరగా వారికి ఎమ్మెల్యే కాటసాని వైఎస్సార్‌సీపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం వైఎస్ జగన్ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమయ్యామని ఈ సందర్భంగా పార్టీలో చేరిన వ్యక్తులు తెలిపారు. పార్టీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని, కష్టపడిన ప్రతిఒక్కరికీ న్యాయం జరుగుతుందని కాటసాని తెలిపారు.

శ్మశానవాటికకు స్థల పరిశీలన

ప్యాపిలి: మండల పరిధిలోని వెంగళాంపల్లిలో ఎస్సీ కాలనీ వాసులకు అవసరమైన శ్మశానవాటిక స్థలాన్ని తహసీల్దార్ చంద్రశేఖర్‌వర్మ గురువారం పరిశీలించారు. చిన్న చెరువుకు ఆనుకుని ఉన్న శ్మశానవాటిక చెరువు ఆధునీకరణ పనుల్లో కలసిపోయిందని కాలనీ వాసులు స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గ్రామ శివారు ప్రాంతంలోని షాకొండకు ఆనుకుని శ్మశానవాటికకు స్థలాన్ని తహసీల్దార్ పరిశీలించారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు ఆయన తెలిపారు.

వెంకన్నకు లక్ష మల్లెపూల అర్చన

డోన్ : స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం గోదాదేవి, భూదేవి సమేతుడైన వేంకటేశ్వర స్వామికి భక్తులు లక్ష మల్లెపూల అర్చన నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్‌శర్మ, రాము శర్మ, ధర్మకర్తలు పాతాళం సుబ్బారావు, రజనీ కుమారి, శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. అనంరతం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి



సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మీ

అవుకు: మండల కేంద్రం అవుకులో గురువారం జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మీ 'మా భవిష్యత్తు జగనన్న' కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం నుంచి రాత్రి 9.30 గంటల వరకు వివిధ కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన శ్రీలక్ష్మీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన తీరుపై ప్రజల ఇష్టం మేరకు 82960 82960 నంబర్‌కు మిస్‌డ్ కాల్ ఇప్పించారు. అదేవిధంగా ఆయా కుటుంబాల యాజమాన్యాల అనుమతితో మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను ఇళ్లకు అతికించారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీని ఆశీర్వాదించాలని ఈ సందర్భంగా చల్లా శ్రీలక్ష్మి ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకుడు చల్లా చరణ్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నాటుసారా స్వాధీనం

డోన్ టౌన్ : మండల పరిధిలోని చిన్నమల్కాపురం గ్రామంలో నాటు సారా విక్రయించే ఏడుగురిని అదుపులోకి తీసుకుని 35 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్‌ఐ సురేష్ గురువారం తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించి రామాంజనేయులు, చిన్నతిమ్మయ్య, దేవరబండ మద్దయ్య రాములదేవాలయం వద్ద, అలాగే గోవర్ధనగిరి రాజమ్మ, రంగమ్మ, రామలక్ష్మమ్మ, తలవారి తిరుపాలమ్మలు నాటు సారా విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా జడ్జి రిమాండ్‌కు ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

విత్తనాల విక్రయాల నిలుపుదల

ప్యాపిలి: మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్స్ దుకాణాలను ఆత్మకూరు ఏడీఏ ఆంజనేయ, ప్యాపిలి ఏఓ షేక్షావలి గురువారం తనిఖీ చేశారు. స్టాకుతో పాటు అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రికార్డులు సక్రమంగా లేకపోవడంతో రూ. 8 లక్షలు విలువ చేసే విత్తనాల విక్రయాలను నిలిపివేస్తున్నట్లు ఏడీఏ తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసేందుకు వచ్చిన రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు
- ప్రతి కుటుంబానికి లబ్ధి
- వైఎస్సార్‌సీపీ డోన్ నియోజకవర్గ పరిశీలకులు కోనా మురళీధర్‌రెడ్డి



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న కోనా మురళీధర్‌రెడ్డి, నాయకులు

డోన్ : పేదల ఆర్థికాభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆ పార్టీ డోన్ నియోజకవర్గ పరిశీలకులు కోనా మురళీధర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని 3, 4 సచివాలయాల పరిధిలో గృహ సారథుల పట్టణ కన్వీనర్ కురుకుందు హరి, కౌన్సిలర్ కటికె వేణుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమానికి కోనా మురళీధర్‌రెడ్డి హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆయా కాలనీల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించడంతోపాటు ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను కోనా సేకరించారు. అనంతరం ఆయా కుటుంబాల యాజమాన్యాల అనుమతితో ఇళ్లకు మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా కోనా మురళీధర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంటికీ ఏదో ఓ పథకం వర్తించిందన్నారు. పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. అర్హత ఉండి కూడా ప్రభుత్వ పథకాలు అందని పేదలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మేడా రఘు, వడ్డె రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ప్రతిభ సాధించిన శ్రీసుధ విద్యార్థులు



రాష్ట్రస్థాయి ప్రతిభ కనపరచిన విద్యార్థులతో శ్రీసుధ అధ్యాపక బృందం

డోన్ టౌన్ : ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో స్థానిక శ్రీసుధా జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపీసీ, బైపీసి విభాగాల్లో రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఎంపీసి విభాగంలో గౌతంరెడ్డి 466 (470), వంశిక, రంగనాథ రెడ్డి 462(470), జ్ఞాన దీప్461(470) సాయి నితిన్ 461(470) సాధించి టాపర్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ తెలిపారు. అదేవిధంగా బైపీసీలో నఫియా 430(440), భావన కృతి 429(440), జయ సూర్య 424(440) మార్కులు సాధించారని వివరించారు.